# కామెడీ కథ

**ముకుందం సూపర్ మార్కెట్‌లో..ఒకానొక రోజు సాయంత్రం ఏడు గంటలా ., ఇప్పయ్ రెండు నిముషాలకు..ఆ షాపు ప్రొప్రైటర్ ఏకైక కుమారుడు వర నరాజులు ఓ అమ్మాయి ప్రేమలో పడిపోయాడు.**

అలా ప్రేమాక్సిడెంటు జరి న పావుగంట.తరు వాత తెప్పరిల్లి, హృదయా ) రుద్దుకుంటూ అర్జంటుగా తన మిత్రుడు ధ యాలరావ్‌కు ఫోన్ చేశాడు.

ధనియాల ఇంటిపేరుగా క గిన ఈ రావు అనే యువకుడు అక్కడికి నా ుగు కిలోమీటర్ల దూరంలో వున్న ఒకానొక టె ఫోన్ బూత్‌లో అసిస్టెంటు. వర రా జులు, ధనియాల్రావ్ ఇద్ద రూ డిగ్రీలో క్లాస్‌మేట్సే అయినా విధి వైపరీత్యం వల్ల ఒకరు అలా, ఒ ర్కొ కరు ఇలా అయిపోయా న్న మాట.

సరే.. వరద రాజులు, కొం లం టుకుంటే ఫైరింజను వాళ్లకి ఫోన్ చేసినట్టు అర్జంటాతి అర్జం గా ధన్యాల్రావుని రమ్మంటే అతనెలా రాగలడు! అందుకే రాత్రి పద య్యాక అమృతా రెస్టారెంట్ చ్చెయ్ అన్నాడు. పన్లో పని..తీర్థం కూడా దొరు తుంది గదాని అత గాడి దూరాలోచన.

అలాగే వచ్చాడు వరద వదలా పరుగెత్తు కుంటూ. అప్పటికి ధన్యాల్ర వ్ తీరిగ్గా లోపల కూర్చుని సోంప్ నములుతూ న్నాడు.

''ఏం బాస్..అంత వర్రీగా వున్నావెందుకూ? ఏం జరిగిందసలు?'' ఎదుర ా కూర్చుంటున్న రాజులు మొహంలోకి చూసి ి డిగాడు రావు.

రాజు ఒక భారీ నిట్టూర్పు డిచాడు. అంతలో బేరర్ రావడం వల్ల తన స్టోరీని పోస్ట్‌పోన్ చేసి రావు మొహంలోకి చూశాడు. రావు తిరిగి రాజులుకేసి చూశాడు. ఇద్దరూ బేరర్ ి ుహంలోకి చూసి మళ్లీ ఒకరి మొహంలోకి ఒకర చూసుకున్నారు.

''బీరా, ఐస్‌క్రీమా?'' రాజులు, పీనాసి బుద్ధితో..

''అబ్బో..ఈ టైమ్‌లోనా! పై చల్లగా లోన వేడిగా వుంటేనైతే చల్లగా నీ ప్రాబ్లెం ని..చురుగ్గా ఆలో చించడానికి వీలవుద్ది'' రావు, శగా.

''అంటే ఓరా?'' ఆశబోత రావుగాడిని తిట్టు కుంటూ.

''కాదా మరి!'' పీనాసి రాజు ని వెక్కిరిస్తూ.

''రెండు మీడియమ్ బీర్లు, ి గా ఏదైనా తినడా నికి తెప్పో డు రాజులు, తప్ప ట్టుగా.

''అంతే... ముందుంటే ి తీసుకురా'' తర్వాత మాట్లాడుకున్నట్లు రావు.

బేరర్ వెళ్లిపోయాడు. రాజులు గొంతు సవరించు కున్నాడు. ''ఒక్క నిముషం'' అంటూ రావు లోపలికి వెళ్లాడు. టాయిలెట్ నుండి తిరిగొచ్చేసరికి ద్రవం రెడీగా వుంటుందని. అలాగే జరిగింది. ఛీర్స్ తతంగం ముగిసాక బీరు సిప్పు వేసి, సిగరెట్టు వెలిగించుకుని, గ్రీన్ సిగ్నలిచ్చాడు రావు.

## ప్రేమ గ్రహణం



''ఏంరేం లేదురా ఘోరం జరిగిపోయింది. శ్రావ్య అనే మెరుపుతీగ మా షాపులో ఫెయిరండ్ లవ్లీ కొనడానికి వచ్చింది''

''ఏం, డూప్లికేటు సరుకులమ్ముతున్నావా?''

''నువ్వు మధ్యలో జోకులేయకు. నిషా దిగుద్ది. మళ్లీ ఆర్డరివ్వమంటావ్. చెప్పింది చెప్పినట్టు విను''

''అలాగలాగే''

''అస్సలట్టాంటమ్మాయ్‌ని నేనెప్పుడూ చూడ్లేదు. ఒక ఐశ్వర్యారాయ్, ఒక సౌందర్య, ఒక ప్రీతీజింతా..వీళ్లందర్నీ కలిపితే ఎలాగుంటదో అలా వుంది. చూస్తున్నకొద్దీ మళ్లీ మళ్లీ చూడాలని పిస్తుంది. ఆమెని చూడగానే నా హృదయం బెల్లు కంగున మ్రోగింది. అది నాకొక్కడికే వినిపిం చింది. అదీ ప్రాబ్లెమ్. వెంటనే మా కజిన్ భవానీని దగ్గరకు పిలిచి, మెల్లగా తన పేరేమిటో కనుక్కోమ న్నాను. భవానీ మా షాపులోనే హెల్పర్‌గా వుంటుం దిలే. అది చాలా తెలివిగలదే. కానీ ఎందుకో నన్నను మామూలుగా చూసి ''ఎందుకూ?'' అంది. ''నీకెం దుకూ? నువ్వు వెళ్లి నే చెప్పింది చెయ్'' అనేశాను. అది రుసరుసలాడుతూ వెళ్లింది.

ఆమెడకి ఫెయిరండ్ లవ్లీ ఇచ్చి తన పేరేమిటో అడిగింది భవానీ. ఆవిడ అదోలా చూసి ''ఎందుకూ?'' అంది.

''నాకట్లా అలవాటు. కస్టమర్ల పేర్లడిగి తెలుసు కుంటుంటాను. మరోసారి ఆ కస్టమర్లు మా షాపుకు వచ్చినప్పుడు, ఆ పేర్లు గుర్తు తెచ్చుకుని, వాళ్ల వారి పేర్లతో పిలుస్తాను. ఆహా..కస్టమర్లంటే వీళ్లకెంత ఇంట్రెస్టో అని కస్టమర్లు మా షాపు గురించి గొప్పగా ఫీలయి, మళ్లీ మళ్లీ మా షాపుకి వస్తారు. అలా అలా మా షాపు సేల్సు పెరిగిపో వడం వల్ల లాభాలెక్కువొస్తాయి. లాభాలు పెరిగి నందువల్ల..అదిగో మా బాస్ వున్నారే వరద రాజు లుగారు..ఆయన మా జీతాలు పెంచు మని..ఆయన బాస్‌గారికి అంటే వారి తండ్రిగారైన ముకుందంగారికి రికమెండ్ చేస్తారు. జీతాలు ఎక్కువొస్తే..నా అవసరాలన్నీ తీరిపోయి, కొన్నా ళ్లకి నేనీ వెధవ సేల్స్‌వుమన్ జాబ్ వదిలేసి, నేనూ మీలాగే కొరినవన్నీ దర్జాగా షాపింగ్ చేస్తొంగలు తాను. అదన్నమాట నా ఆలోచన'' అంటూ పెద్ద స్టోరీ చెప్పి పారేసింది.

దాంతో ఆవిడకి షాక్ తగిలినట్టయి ''ఓహో..సరే అయితే..నా పేరు శ్రావ్య'' అనేసి కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ కౌంటర్ వద్దకి వచ్చి బిల్లు పే చేసి చక్కాపోయింది.

నేను తర్వాత భవానీని కుర్చు కుంటూ చూస్తే, అదేమో ఏమీ ఎ గనట్టే మూతి వంకరలు తిప్పి తన పనిలో పడిపోయింది'' అంటూ గ్లాసులోని బీరు త్రాగేసి, మరికొంచెం వొంపుకోడానికి తన బాటిల్ అందుకున్న రాజులు, స్టన్నైపోయాడు. అందు లోని బీరంతా అయిపోయింది. అంటే రావు అతని బీరు పూర్తి చేసి, తన సీసా కూడా ఖాళీ చేశాడన్న మాట. ఇడియట్! అని కసిగా తిట్టుకుని ''ఏరా..వింటున్నావా..తాగుతున్నావా?'' అని అరి చాడు కోపంగా.

''ష్..తాగుతున్నాగా..అదే తాగుతూ వింటు న్నాగా. మరో బీరు తెప్పించుకో'' అన్నాడు రావు.

''తెమ్మంటారా?'' అంటూ ముందుకొచ్చాడు, పక్కనే నిలబడి రాజులు లవ్‌స్టోరీ వింటున్న బేరర్ అతడిని కోపంగా చూసి ''తే ఫో'' అన్నాడు రాజులు.

మళ్లీ బీరు రాగానే ''నాకు తెప్పించావ్ సరే మరి నీకు?'' అంటూ బాటిల్ అందుకున్నాడు రావు.

విసురుగా ఆ బాటిల్ లాక్కుని ''కథంతా పూర్తయ్యి, నీ సొల్యూషన్ చెప్పాకే..ఇస్తా'' అన్నాడు రాజులు.

''సరే బాస్..నీ కథంతా నాకర్థమైంది. టీవీ సీరి యల్‌లా సాగదీయకు. మత్తు దిగిపోద్ది. ఆనక నీ బిల్లు పెరుగుద్ది. ఇప్పుడు నీ ప్రాబ్లెం ఏంటో నేను చెప్తా విను..

ఆ అమ్మాయి ఎవరు? ఎక్కడుంటుంది? ఏం చేస్తుంది? ఆవిడని లైన్లో పెట్టడం ఎలా? ఇదీ సమస్య. అంతేకదా! ఈసారి మళ్లీ ఆవిడ మీ షా కొచ్చినప్పుడు నాకు వెంటనే ఫోన్ చెయ్. నేను నిముషం ఆగి నీకు ఫోన్ చేస్తా. నా వాయిస్

ఏదో బూత్‌కి ఫోన్ చేస్తే అమ్మాయి ఎత్తి ... చేయడానికి వాడే ... పేరు శ్రావ్య అని అడుగు. అక్కడ ...ంటుంది. మీకోసం ఎవరో ఒకా విడ ఫోన్ చేసింది. పది నిముషాల్లో వస్తానంది అంటూ ఆవిణ్ణి అక్కడే కూర్చోబెట్టు. ఈలోగా నేను షాపు దగ్గరకొచ్చేస్తాను. ఆవిడ చూసీ చూసీ విసిగి బయటకొచ్చేస్తుంది. నేనావిడని ఫాలో అయిపోయి, మిగతా సంగతులన్నీ చూస్కుంటా. సరా? ఇప్పుడు బాటిలివ్వు'' అన్నాడు రావు.



''ఏడిశావ్! మళ్లీ ఆవిడ ఎప్పుడొస్తుందో, అసలు వస్తుందో రాదో..అవన్నీ కాదు గానీ నేనావిడ కైనెటిక్ హోండా నెంబరు నోట్ చేసుకున్నాను. చూడు..'' అంటూ జేబులోనుంచి ఓ చీటీ తీసి రావుకందించాడు రా...లు.

''అబ్బో నీక్కూడా గొ... గొప్ప అయిడియాలొచ్చేస్తున్నాయే! అంతా స...వాసదోషం, సాంగత్య ఫలం'' అంటూ ఆ ...టీలోని నెంబరుకేసి చూశాడు రావు.

''సరే అయితే..నేను ఆ...టీఏ ఆఫీసులో వున్న నా ఫ్రెండ్ ద్వారా అన్ని... వివరాలూ సేకరించి ఇస్తాన్లే. ఈలోగా ఆ అమ్మా...యి కనిపిస్తే నాకు ఫోను చెయ్'' అంటూ రాజులు చేతిలోని బీరు లాక్కున్నాడు రావు.

రెండు రోజులైంది. రావు... నుండి ఫోన్ లేదు. విసుగెత్తి అతనికి ఫోన్ చేశాడు ...జులు. బూత్‌లో రావు లేడు. అతని ప్రొప్రైటర్ చెప్పాడు. రావు ఏదో పనుండి వూరెళ్లాడని, ...ప్పుడొస్తాడో తెలీదని.

వరదరాజులుకి కోపం ...ుంచుకొచ్చింది. పళ్లు పటపట కొరికాడు. రా...్! కనీసం చెప్పనైనా లేదు.

కళ్లు మూసుకున్నా, తె...చినా శ్రావ్య రూపమే కళ్లెదుట కనిపించి అతన్ని పిచ్చెక్కిస్తోంది. మనసంతా చెప్పలేని దిగులుగా ...వుంది. హఠాత్తుగా ఒక భయంకరమైన ఊహ అతడి మనసుని తాకి భయపెట్టింది. శ్రావ్య లేకుండా తను బ్రతుకగలడా?

ఊహూ..శ్రావ్య కావాలి తనకి. ఎక్కడుందో ...దా! ఈ షాపులో వుందా? ఆ రోడ్డు మీద వుందా?

రోడ్డు మీదికి చూశాడు..వుంది!

ఆశ్చర్యం! కానీ నిజం. ఎదురుగా వున్న కంగన్‌హా...లోకి మరో అమ్మాయితో కలిసి వెళుతోంది.

వరదరాజులు గుండె వేగంగా కొట్టుకుంటోంది. ...లా? ఇప్పుడెలా? ఏం చేయాలి? ఐడియా..

వెంటనే ఇంటికి ఫోన్ చేశాడు. ఇల్లు మరెక్కడో ...దు. పై ఫ్లోర్‌లోనే వుంది.

''హలో..అమ్మా..నాన్ననోసారి కిందకి ...ంపించు. ఒక్క అరగంట. నాక్కాస్త అర్జంటు ...నుందని చెప్పు''

రెండు నిముషాల్లో కిందకి వచ్చాడు ముకుందం.

''ఏమిట్రా? ఏమిటా అర్జంట్ పని?'' అంటూ

**కోలపల్లి ఈశ్వర్**

వచ్చాడాయన.

''ఫ్రెండ్ ఇంట్లో అర్జంటుగా ఒక ... ఇవ్వాలి. ఇప్పుడే గుర్తొచ్చింది'' అంటూ కౌం... దిగి స్కూటర్ కీస్ తీసుకున్నాడు రాజులు.

మెట్లు దిగి స్కూటర్ బయటకు తీసి స్టార్ట్ ... కాస్త ముందుకెళ్లి ఆగాడు. ఐదు నిముషాల ... వాత కంగన్‌హాలు నుండి బయటకు వచ్చిన శ్రా... ఆమె ఫ్రెండ్ అనుకోకుండా..ముకుందం సూ... మార్కెట్‌లోకి వెళ్లడం చూసి గతుక్కుమన్నా... రాజులు.

ఇదేమిటి..ఇలా జరిగింది అనుకుని ... గోక్కుంటూ పిచ్చి చూపులు చూడసాగా... అలా లోపలికెళ్లిన వాళ్లు పది నిముషాల త... చేతిలో ఏవో ప్యాక్స్‌తో బయటకు వచ్చారు. ... సరంగా ఛాన్స్ మిస్ చేసుకున్నందుకు తెగ బా... పోయాడు రాజులు.

ఆ తరువాత కైనెటిక్ హోండాపై ఇద్దరూ ప్రయా...ణమయ్యారు. శ్రావ్యే బండి నడుపుతో... వెంటనే వారి బండిని దూరం నుండి ఫాలో ... పోసాగాడు రాజులు.

అలా సందులు గొందులూ తిరిగి ఒక ...

ముందు ఆగింది వాళ్ల కైనెటిక్. ఆ ఇంట్లోకి వెళ్లిన వాళ్లు తిరిగి బయటకు రాకపోవడంతో..చేసేది లేక తిరుగుముఖం పట్టాడు రాజులు.

★★★

ఆరోజు సాయంత్రం భవానిని పిలిచి శ్రావ్య గురించి అడుగుదామనుకుని ఎందుకులెమ్మని వూరుకున్నాడు వరదరాజులు. అప్పుడొచ్చింది ధన్వంత్రావు ఫోన్.

''ఎక్కడ చచ్చావురా?'' రాజులు కోపంగా.

''పనుండి వూరెళ్లాగా...ఆ నెంబరు స్కూటరు ఎవరిదీ వగైరా విషయాలు కనుక్కున్నా''

''చెప్పు చెప్పు''

''ఇప్పుడు కాదు. రాత్రి పది గంటలకి..అదే ప్లేస్‌లో''

తిట్టుకుంటూ ఫోన్ పెట్టేసి అతి కష్టంగా పదింటి వరకు వెయిట్ చేసి, పది కాగానే రెస్టారెంట్‌కి వెళ్లాడు రాజులు.

మళ్లీ గ్లాసుల చప్పుడు అందల య్యాక చెప్పాడు రావు...''ఆ నెంబరు గల బండి శ్రీమన్నారాయణ అనే లెక్చరర్‌ది. అతని ఇల్లు సీతాఫల్‌మండిలో వుంది. ఆ అడ్రస్ రాసుకున్నాను. రేపు వెళ్లి మిగతా వివరాలు సేకరిస్తాను''

''ఈ సమాచారం కరెక్టేనా?'' అని తాను ఆ బండిని ఫాలో అయిన సంగతీ, అది ఏ ఏరియాకి వెళ్లిన సంగతీ చెప్పాడు రాజులు.

ఆశ్చర్యపోయిన రావు ''అలాగా, వాళ్లు అటు వైపు వెళ్లారా?! పిచ్చి వాడా..అది శ్రావ్య ఫ్రెండిల్లేమో...నీకు ఓపికుంటే అక్కడికి వెళ్లి ఆచూకీ తియ్'' అన్నాడు.

''ఎలా? ఫలానా నెంబరు బండి మీద వచ్చిన ఆ అమ్మాయెవరు? అని అడిగేదా? అలాంటి పన్లీ జరిగేవి కావు గానీ నీ ప్రయత్నం ఏదో నువ్వే చెయ్''

''సరేకానీ కష్టాల్లో వున్నాను...ఆటో ఖర్చులు ఫ్రూరికే కొంచెం దప్పు'' అన్నాడు రావు.

జేబులో నుండి రెండొందలు తీసిచ్చాడు రాజులు.

పదిహేను రోజులు గడిచాయి.

వరదరాజులుకు చికాగ్గా వుంది. తన ప్రేమకథ రవంతైనా ముందుకు సాగడం లేదని చింతగా వుంది. కానీ తానేం చేయగలడు! నిస్సహాయుడైపోతున్నాడు. అదోలా వుంటున్నాడెప్పుడూ. మళ్లీ శ్రావ్య ఎప్పుడైనా షాపుకి రాకపోతుందా అని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నాడు.

ఫోన్ చేస్తే ధన్వ్యాత్రావు దొరకడు. తన ఇష్టం వున్నప్పుడు ఫోన్ చేసి రెస్టారెంట్‌కి రమ్మంటాడు. తీరా వెళ్తే నాలుగొందల ఖర్చు. ప్రోగ్రెస్ ఏమీ వుండదు.

రావు శ్రీమన్నారాయణ ఇల్లు కనుక్కొన్నాడు. కానీ అక్కడ వాళ్లు ప్రస్తుతం వుండడం లేదంట. ఖాళీ చేసి వేరే ఇంట్లోకి మారారనీ, కొత్త ఇల్లు తెలీదని అన్నారట.

తరువాత శ్రీమన్నారాయణ అనే పేరు గల లెక్చరర్ల ఫోన్ నెంబర్లన్నింటికీ ఫోన్లు చేశాడు రావు. కానీ ఎవరికీ ఆ నెంబరు బండి లేదంట. అయితే బండి వున్న శ్రీమన్నారాయణకి ఫోన్ లేకపోవచ్చుననీ, వున్నా మరొకరి పేరుతో వుండొచ్చుననీ అన్నాడు. మరోసారి కొన్ని కాలేజీల్లో ఎంక్వైరీ చేశాడు. ఆ నెంబరు బండి మీద వచ్చే అమ్మాయిలు గానీ, శ్రీమన్నారాయణ అనే లెక్చరరుగానీ లేరన్నారట.

ఓసారి వరదరాజులుకో ఐడియా వచ్చింది. శ్రావ్య ఫ్రెండ్‌ని తాను గుర్తుపట్టగలననీ, ఆ ఇల్లు కూడా తనకు తెలుసు కాబట్టి..ఆ అమ్మాయిని పట్టుకుంటే శ్రావ్య వివరాలు తెలుస్తాయనీ రావుతో అంటే..అతడు నవ్వి ''అమాయకుడా, అది శ్రావ్య ఫ్రెండ్ ఇల్లే అని ఎందుకనుకోవాలి! శ్రావ్య ఫ్రెండ్ వాళ్ల దూరపు చుట్టాలవారిల్లు కావచ్చు. ఆవిడ అక్కడికి ఏ ఏడాదికోసారో వెళుతుండ కావచ్చు. అలాంటప్పుడు ఆవిడ అక్కడెలా దొరుకుతుంది?'' అన్నాడు. రాజులుకి అది నిజమేనే మోననిపించి వూరుకున్నాడు.

ఇలా అన్ని ప్రయత్నాలూ చేస్తూనే వున్నా..రావు మాత్రం ఆ అమ్మాయి తాలుకు వివరాలేవీ సంపాదించలేకపోవడంతో..వరదరాజులుకి మరింత దిగులు కలిగింది.

నిరంతరం శ్రావ్య ధ్యాసలోనే గడుపుతూ, గెడ్డం, మీసాలు పెంచసాగాడు. ఎవరైనా అలా ఎందుకు పెంచుతున్నావంటే, వూరికే, వెరైటీకి, అని చెప్పి తప్పించుకునేవాడు.

మరోవారం పది రోజులు గడిచాయి. రావు ఏదో ఏదో ప్రయత్నాలు చేస్తూనే వున్నాడు. కానీ ఫలితం శూన్యం.

బ్రతుకు వాన కురవని ఎడారిలా, ఒయాసిస్సు దొరకని ఎడారిలా అయిపోయింది వరదరాజులుకి. అప్పుడప్పుడూ అతనికి శ్రావ్య తలంపుతో దుఃఖం కలిగి కన్నీళ్లు కూడా వరదలా కార్చేస్తున్నాడు. కానీ శ్రావ్య కనిపించదు.

శ్రావ్య ఫెయిరండ్ లవ్లీ మరో చోట ఎందుకు కొంటోందో! ఆవిడకి తన సూపర్ మార్కెట్లో సరుకులు ఎందుకు నచ్చటం లేదో అని కూడా ఒక్కోసారి అనుకునేవాడు.

★★★

''మీ దగ్గర హార్లిక్సు, బూస్టు, గ్లూకోజు వున్నాయాండీ?'' అంది ఒక పాత కస్టమర్ చెప్పి వెళ్లిపోతూ.



## హేపీ..హేపీ

**ఫరాఖాన్‌తో కలిసి నటించిన చిత్రం 'మైన్ హూన్ నా' ఫ్లాప్ కావడంతో సుస్మితాసేన్ చాలా డల్‌గా కన్పిస్తోంది. అందుకే తనకి కొత్త శక్తిని తెచ్చిపెట్టే టానిక్‌లాంటి చిత్రం గురించి ఆలోచిస్తోంది. షారూఖ్‌ఖాన్ హీరోగా ఇంగ్లీష్ చిత్రం 'అస్తిత్వ'ని హిందీలో నిర్మిస్తున్న మహేష్ మంజ్రేకర్‌ని ప్రసన్నం చేసుకుని ఛాన్స్ కొట్టేసింది సుస్మిత. అలాగే పంకజ్ పరాషర్ నిర్మించే 'బేసిక్ ఇన్‌స్టింక్ట్' చిత్రానికి కూడా సుస్మిత కాల్షీట్లు ఇచ్చినట్టు తెలిసింది. ఎలాగోలా ఆఫర్లు కొట్టేసిన సుస్మిత ఇప్పుడైనా హేపీగా ఉంటుందేమో చూడాలి.**

ఆదిరిపడి బొకాయి 'కౌం ఠర్ మీద పీక్కుపో యిన కష్టాల్లో కొట్టుమిట్టా రాజులు.

''ఇన్నాయి కిచా..కన్ను చూరా?'' బావిలో నుండి అడిగినట్టుగా అడిగా.., నీరసంగా.

''ఎప్పుడు...పీకి పాడం . కొంచెం బలం పెట్టండి'' అంటూ సరుక న్ని తీసుకుని వెళ్లిపో యిందామె.

..ంది. అందుకే చికిత్స కూడా వెంటనే ప్రారం భించాలని నిర్ణయించుకుంది.

బాసన్నయ్యా..''

ఏంటే..ఏదన్నా కుళ్లు జోకు పొడిచి చంపుదా మని పిలుస్తున్నావా? నాకసలే తిక్క-తిక్కగా వుంది. సన్నూసుకో'' గెడ్డం పీక్కుంటూ కసి రాడు.

''అది కాదుగానీ..ఏదో శ్రావ్య శ్రావ్య అంటున్నావ్..ఎవరెంటి?'' అంది.

''ఆ...నా స్వప్నసుందరి. మన కష్ట మరు. ఆవిడ పేరే తలచుకుంటున్నా'' వెటకారంగా అన్నా..వున్నమాటే అనే శాడు భవానీ ఏదన్నా క్లూ యిస్తుందేమో నని.

''ఏదీ..ఆ కైనెటిక్ పిల్లా?'' అంది.

లోతుకుపోయిన రాజులు కళ్లు చిప్ప ల్లోముత్యాల్లా మెరిశాయ్ ఆ మాటకి. కానీ పెద ఏమీ చెప్పకుండా మౌనంగా వుండిపోయాడు.

''నీకావిడ్ని చూడాలనుందా?'' అంది.

ఇంక రాజులు టెన్షన్ ఆపుకోలేకపోయాడు. ''నీకు తెలుసేంటి ఆ అమ్మాయెవరో'' అన్నాడు..క్రాస్‌గా చూస్తూ.

''తెలుసుకానీ..''

''కానీ..?''

''నా జీతం పెంచుతానన్నావ్ కదా..ఆరు నెల నుంచీ ఆ విషయమే ఆలోచిస్తూండడం వల్ల మతి మరుపు ఎక్కువైపోయి ఆవిడ వివరాలన్నీ మర్చి పోయా''

''అబ్బ..పెంచుతాలేవే..''

''ఎప్పుడో..''

''ఇదిగో ఇప్పుడే పెంచా..'' అంటూ జేబులో నుండి రెండొందలు తీసి భవానీ చేతిలో పెట్టి, ''ఇది వుంచు..ఇకనుంచీ నెలనెలా రెండొందలే క్కువిస్తాలే'' అన్నాడు.

''సరేమరి..కానీ..వుత్త వివరాలు చెప్పటే చాలా..లేకపోతే..'' అని భవానీ అంటుంటే వర దరాజులుకు పోయిన ప్రాణం తిరిగి వచ్చి ట్లైంది. వెంటనే భవానీ చేతులు పట్టుకున్నాడు.

''చెల్లెమ్మా..నువ్వు నా బంగారు చెల్లె మ్మవి..నేను నీ అన్నయ్యని..మనది అన్నాచెల్లెళ్ల అనుబంధం. ఒకే తల్లి పేగు తెంచుకుని పుట్ట పోయినా నీవు నా ప్రాణంతో సమానం. నేను...''

భవానీ చెవులు మూసుకుంది గట్టిగా. నవ్వే పోతూ అంది.

''వద్దు..వద్దు..టీవీ సీరియలొద్దు. నీకు నేను సాయం చేస్తాగానీ చెయ్ తియ్..కస్టమర్లు చూ ల్లగలరు'' అంది.

## గ్రేసీ తలబిరుసు

**షూటింగ్‌లకి ఆలస్యంగా రావడం, నిర్మాత, దర్శ కుల్ని ముప్పుతిప్పలు పెట్టడం హీరోయిన్స్‌కి వెన్నతో పెట్టిన విద్య. లగాన్ సినిమాతో క్రేజ్ సంపాదించుకున్న గ్రేసీ సింగ్ అర్మాన్ సినిమా షూటింగ్‌లో అచ్చం అలాగే ప్రవర్తించిందిట. దర్శకుడు హనీ ఇరానీ ఈమె చేష్టలతో తెగ ఇబ్బంది పడ్డాడట. షూటింగ్‌కి రెడీ అంటూనే యూనిట్ సభ్యులతో ఛా సింగ్ మొదలుపెట్టిందిట. ఈ హీరోయిన్స్ అంతా ఇం ే అంటూ ఇరానీ ఎలాగోలా షూటింగ్ అయిందనిపిం చాడట.**

'హు..ఆఖరికి నా బ్రతు ..లా జోక్ అయిపో యింది' అనుకుని పిచ్చిగా ..వ్వుకున్నాడు.

అంతలో ఫోన్ మోగింది. శక్తిని కూడదీసు కుని చేయెత్తి రిసీవరు అం..కున్నాడు.

''హలో వరదరాజులూ. ' ధన్యాల్రావు.

''ఏంటి..అమృత రెస్టా రెంట్‌కి రావాలా? వస్తా..పర్సు నింపుతున్నా ఇ ప్పుడే. పదయ్యేసరికి నిండుద్ది. ఈరోజు ముఖ ..శాలేంటో. మెకా నిక్ షెడ్డుల్లో ఆ నెంబరు ..ండి గురించి ఎంక్వ యిరీ చేసుంటావ్..నేస్తు. ..కేదో అయిడియా చెప్పావు..అంతేనా?'' అన్నా ..డు వరదరాజులు.

''ఏంట్రా..ఏదో కోపం ..లో వున్నట్టున్నావ్. ఈరోజు నీ మూడేం ..గా లేనట్టుంది. సర్లే..నీకు శ్రావ్య గురించి ..అంత ఇంట్రస్ట్ లేన ప్పుడు నాకేం పట్టింది! సర్లే..'' ఫోన్ పెట్టేశాడు.

''ఆ..శ్రావ్య..శ్రావ్య..' పిచ్చోడిలా అరిచి కోపంగా ఫోన్ పెట్టేశాడు వరదరాజులు.

ఆ సమయంలో షాపులో కస్టమర్లెవరూ లేకపో వడం అతని అదృష్టం. లేకపోతే అంతా అతన్ని అపార్థం చేసుకుని వుండేవారు. అయితే పక్కనే నిలబడి స్టాక్ లిస్టు చెక్ చేసుకుంటున్న భవానీ మాత్రం..అతడలా శ్రావ్య అని రెండుసార్లు అర వడం స్పష్టంగా వినడం వల్ల...ఆమెది అతి చురుకైన బుర్ర కావడం వల్ల...అసలు సంగతి మొత్తం...అయిదు క్షణాల్లోనే అర్థం చేసు కొంది.

వరదరాజ్ బాసన్నయ్య ..కు పట్టిన వ్యాధికి కారణం ఏమిటో ఆమె వెంటనే తెలిసిపో



★ ★ ★

వరదరాజులు కథ మలుపు తిరిగింది. అతని ప్రేమ గ్రహణం వీడే రోజొచ్చింది. షాపుని భవానీ డాట్ కామ్‌ని పెట్టుకుని..ఇన్నాళ్లూ ధనియాల్రావ్‌ని పట్టుకు తిరిగినందుకు ఎంతో పశ్చాత్తాపపడ్డాడు వరదరాజులు.

నిజానికి శ్రావ్య వివరాలన్నీ భవానీ ఏనాడో సేకరించింది. ఆరోజు కంగన్ హాల్లో నుండి ఆ షాపులోకి శ్రావ్య తన ఫ్రెండ్‌తో వచ్చినప్పుడే ఆమెతో స్నేహం కలుపుకుంది. అయితే ఇన్నాళ్ళూ శ్రావ్య ఊళ్లో లేనందున తన షాపుకి రాలేదంతే.

ఇకపోతే..శ్రావ్య వివరాలన్నీ విన్న వరద రాజులు వెంటనే ధనియాల్రావ్‌కి ఫోన్ చేసి..రాత్రి పదింటికి అమృతా రెస్టారెంట్‌కి రమ్మని..ఆ సమయానికి ముందే అక్కడికి చేరుకున్నాడు. అప్పుడు...

ధనియాల్రావ్ కులాసాగా ఆటో దిగి లోనికి వచ్చి టేబుల్ వద్ద విలాసంగా కూర్చుని సోంప్ నములుతున్న వరదరాజుల్ని చూసి ఆశ్చర్యపో యాడు.

"ఏంట్రోయ్ భలే హుషారుగా వున్నావ్. ఇన్నాళ్లైనా కనిపించకపోతే, అదే ఫోన్ చేయక పోతే..నాకు విడాకులిచ్చేశావనుకున్నా. ఇంతకీ ఏమైందేమిటి నీ శ్రావ్య విషయం?" అంటూ వచ్చి ఎదురుగా కూర్చున్నాడు ధనియాల్రావ్.

అంతలోనే బేరర్ రెండు బీర్లు తెచ్చి గ్లాసుల్లో పోసి వెళ్లాడు."ముందే ఆర్డరిచ్చి వుంచావన్న మాట..వెరీగుడ్" అంటూ గ్లాసు అందుకుని గట గటా తాగేశాడు రావు.

"మందొక్కటే కాదు మరోటి కూడా ఆర్డరిచ్చి వుంచా" అన్నాడు వరదరాజులు.

### కామిక్ హీరో

**వైవిధ్యం కోసం తపించే గోవిందా ఇప్పుడు మళ్లీ కామిక్ హీరో అవతారం ఎత్తుతున్నాడు. బాక్సాఫీస్ పరంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా థియేటర్‌కి వచ్చే సగటు ప్రేక్ష కుడికి కూడా వినోదాన్ని పంచే ఉద్దేశంతో 'రాజా భయ్యా' చిత్రాన్ని పూర్తి వినోదాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ముంబై డిస్ట్రిబ్యూషన్ హక్కుల్ని కూడా తానే పొందాడు గోవిందా. అలాగే మరికొన్ని చిత్రాల ప్రదర్శన హక్కుల్ని చేజిక్కించుకున్నాడట.**

"ఏంటి..చికెన్ సిక్స్టీ ఫైవా? బోన్‌లెస్ మటన్ తందూరీయా?" గుటకలు మింగుతూ అడిగాడు ధని యాల్రావ్.

"కాదు..హాస్పిటల్లో నీకోసం ఒక బెడ్డు" అన్నాడు రాజులు.

తెల్లబోయి గుడ్లప్పగించి చూశాడు రావు.

"బయట ఆటోవాడు రెడీగా వున్నాడు. పది నిముషాల తర్వాత నిన్ను వాడే తీసుకుపోతాడు"

"అ.."

"అవును..ఇప్పుడు నిన్ను నేను చికెన్ సిక్స్టీఫైవ్ చేసి మటన్ కొట్టినట్టు కొడతాగదా...తర్వాత మిగిలింది ఆటోవాడు చూసుకుంటాడు."

ధనియాల్రావుకి దెబ్బకి నిషా దిగినట్టయింది. కళ్లు బైర్లు కమ్ముతుండగా, గొంతు తడారిపోతుం డగా..."వరదరాజులూ...ఏమిటిరా నువ్వనేది?!" అన్నాడు దీనంగా, భయంగా.

వరదరాజులు గబాల్న లేచి ధనియాల్రావ్ చొక్కా కాలరు పట్టుకున్నాడు. రౌద్రంగా చూస్తూ..

"ఒరేయ్..[illegible] మోసం చేస్తే [illegible] ఇన్‌ఫర్మేషన్ [illegible] నా గాధంతా నీకు చెప్పుకొని సహాయమడిగితే, నా చేత వందలూ వేలూ ఖర్చు పెట్టి, తాగి తందనా లాడి పోతావా..చెప్పరా చెప్పు..ఎందుకు చేశావిలా? శ్రావ్య గురించి తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఎందు కిచ్చావ్? తన గురించి కనుక్కుంటున్నట్టుగా డ్రామాలెందుకాడావ్?" గద్దించాడు.

ధనియాల్రావ్ ఒక్కపెట్టున శోకాలు తీసి ఏడ వటం ప్రారంభించాడు.

వరదరాజులు అతని కాలర్ వదిలేసి సీట్లో కూర్చుండబెట్టాడు. రావు చేతులు జోడించి "సారీరా..ఏ స్నేహితుడూ చేయకూడని పనే చేశాను. ఏళ్ల తరబడి అనుభవిస్తున్న నిరుద్యోగం చెప్పుకోలేని దరిద్రం నన్ను పిచ్చివాణ్ని చేస్తు న్నాయ్. అందరిలాగా డబ్బు సంపాదించాలనీ, ఎంజాయ్ చేయాలనీ నా మనసు నిత్యం కొట్టుకుంటుంటుంది. కానీ చాలీ చాలని సంపాదనతో ఒక్క పూట కూడా కడుపు నిండా తిండి తినలేని దుర వస్థ..కనీసం రెండు జతల మంచి బట్టలైనా నోచుకోలేని నా పేదరికం..అడుగడుగునా నా మనశ్శాంతిని దూరం చేస్తు న్నాయి. విలాసంగా ఏసీ బార్ల లోనూ, రెస్టారెంట్లలోనూ



మజాలు చేస్తున్న ఎందర్నో చూస్తుంటే నెరవేరని నా కలలు నన్ను వెక్కిరిస్తూ..కంటినిండా కును కైనా పట్టనీయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నువ్వు నాకు దేవుడిలా కనిపించావు. శ్రావ్య విషయం చెప్పి నా సహాయం కోరావు. నాకు తెలుసు..నువ్వు తన బండి నెంబరు నాకు చూపిం చినప్పుడే నువ్వు వెదుకుతున్న శ్రావ్య ఎవరో నాకు తెలిసిపోయింది. శ్రావ్య మా ఎదురింట్లో వున్న అమ్మాయే..అయినా..ఆ విషయం నీ దగ్గర దాచాను. ఏవో అబద్ధాలు చెప్పి, నీతో ఖర్చు చేయించి, కొన్నాళ్లైనా నా సరదాలు తీర్చుకోవాలనే స్వార్థ ఆశే నాతో ఈ దిక్కుమాలిన పని చేయించింది.

ఐయామ్ సారీరా ప్లీజ్..నన్ను క్షమించు..నువ్వు నీ మనస్ఫూర్తిగా క్షమించాక..నన్ను తిట్టు, కొట్టు ఏమైనా చెయ్యి. నాకింకే బాధ వుండదు. నన్ను మన్నించరా.."రావు వలవలా ఏడుస్తూ వరదరా జులు చేతులు పట్టుకున్నాడు.

వరదరాజులు ఆగ్రహమంతా చప్పున చల్లారిపో యింది. కోపం స్థానంలో అంతులేని కరుణ పొం గింది. మిత్రుడి నిస్సహాయ పరిస్థితి పట్ల చెప్పలేని జాలీ, సానుభూతీ కలిగాయి.

ఏమిటీ వెధవ జీవితం..ఒకరు అన్ని అర్హతలూ వుండి ఆశలనేవే తీరక కుమిలిపోతుంటే, అసలు ఏ అర్హతా లేని మరికొందరు..కళ్ల ముందే స్వర్గసుఖా లనుభవిస్తూ వుంటారు. అందుకే సమాజంలో ప్రేమకు బదులు ద్వేషం, నిజాయితీకి బదులు మోసం పెచ్చరిల్లిపోతుంటాయి.

ధనియాల్రావు చేసినదానిలో తప్పేమీలేదు. ఒక రిని దోచుకోలేదు. మరొకరిపై దౌర్జన్యం చేయ లేదు. తన చిన్న చిన్న సరదాలకోసం ఒక మిత్రు డిని మభ్య పెట్టాడు.

శ్రావ్యని తాను రేపైనా కలుసుకోగలడు. తన ప్రేమ కాస్త ఆలస్యంగానైనా సఫలం కావచ్చు. కావచ్చు...కాకపోవచ్చు.

ఒకమ్మాయి ప్రేమని పొందడమే జీవితంలో అన్నీ కాదుగా. సాటి మనిషిని ప్రేమించలేని మని షికి మరో మనిషిని ప్రేమకోసం అర్థించే హక్కెక్కడి దిది!

ఈ విధంగా ఆలోచించిన వరదరాజులు ...ధని యాల్రావుని దగ్గరకు తీసుకుని భుజం తట్టాడు.

"ఓ.కే..నీ బాధని నేనర్థం చేసుకున్నాను. భవానీ ద్వారా శ్రావ్య వివరాలన్నీ తెలుసుకున్నాను. ఇంక నాకా దిగుల్లేదు. కానీ నీ ఆశల్ని నెరవేర్చుకోడానికి మరోసారి ఇలాంటి పక్కదారులు పట్టకుండా..నాలాంటి వాళ్లని కలిసి..నీవు జీవితంలో ఎదగడానికి సాయం కోరితే..తప్పకుండా అందుకు సహకారం లభిస్తుంది" అన్నాడు వరదరాజులు అనునయంగా.

"థాంక్స్‌రా!" కన్నీళ్లతో పలికాడు రావు.

★ ★ ★

ఆ తరువాత-

భవానీ, ధనియాల్రావ్‌లే పెద్ద మనుషులుగా మారి వరదరాజులు ప్రేమ కథని సుఖాంతం చేశారు.

మరికొన్నాళ్లకి వరదరాజులు సహాయంతో..ఇద్దరూ కలిసి మరో సూపర్ మార్కెట్ ప్రారం భించి. శ్రావ్య చేత రిబ్బన్ కట్ చేయించగా..పక్కనే వుండి పెద్ద మనసుతో ఆశీర్వదించారు [illegible] దంగారు.

✤